మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

గురువారం THURSDAY 2.5.2024 NAMASTE TELANGANA

**మోదీ మాటలు వారికి వినిపించవా?**

మోదీ విద్వేష వ్యాఖ్యలు ఈసీకి వినిపించలేదా? వేలాదిమంది ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదు.. రేవంత్ బూతులు ఎన్నికల కమిషన్‌కు ప్రవచనాల్లా అనిపిస్తున్నాయా? ఏకంగా తెలంగాణా కీ ఆవాజ్ కేసీఆర్ గొంతుపైనే నిషేధమా?' 'ఫౌల్ మౌత్‌డ్ చీఫ్ మినిస్టర్ ఆఫ్ తెలంగాణ రేవంత్‌రెడ్డి'కి వ్యతిరేకంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?, ఇది బడే భాయ్.. ఛోటే భాయ్ కలిసి చేసిన కుట్ర కాదా? కేసీఆర్ పోరుబాటతో కాంగ్రెస్, బీజేపీలు ఎందుకు అంతగా వణికిపోతున్నాయి. మీ అహంకారం, అధికార దుర్వినియోగానికి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.

**- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**ఆ పార్టీలపై కొట్లాడుతున్నందుకే...**

ప్రధాని మోదీ మత విద్వేషాలు రెచ్చగొట్టినా ఎన్నికల కమిషన్‌కు వినిపించవు, కనిపించవు. సీఎం రేవంత్‌రెడ్డి కులాల మధ్య చిచ్చుపెట్టి ఇష్టం వచ్చినట్టు బూతు మాట్లాడినా ఈసీ ఎలాంటి చర్యలూ తీసుకోదు. కానీ కేసీఆర్ ప్రచారాన్ని మాత్రం ఆపుతుంది. కాంగ్రెస్, బీజేపీ మీద గట్టిగా కొట్లాడుతున్నందుకే కేసీఆర్‌ను ప్రచారం చేయకుండా ఆపారు.

**- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్**

# తెలంగాణ గొంతుకపై ఆంక్షల కత్తి



మానుకోట మహోత్సాహం